మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## ఏడుపాయల జాతరను జయప్రదం చేయండి : ఎమ్మెల్యే

**పాపన్నపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత సన్నిదిలో మహాశివరాత్రి పర్వదినాలను పురష్కరించుకుని నిర్వహించే జాతర మహోత్సవాలను జయప్రదం చేయాలని భక్తులకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సూచించారు. జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే గురువారం సాయంత్రం మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరుగనున్న జాతరను ఈ నెల 18వ తారీఖున మంత్రి హరీష్‌రావు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడంతో జాతర ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. జాతర నిర్వహణకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 2 కోట్ల రూపాయలను కేటాయించినట్లు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏడుపాయల ఆదాయం కోటిన్నర రూపాయల మాత్రమే ఉండేదని, తెలంగాణ ఏర్పడ్డాక ఆలయ ఆదారం 8 కోట్ల రూపాయలను చేరుకుందన్నారు. ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. భక్తుల పుణ్యస్నానాల కోసం సింగూరు ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ఆనకట్టకు నీటిని విడుదల చేసినట్లు వివరించారు. ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి వేయి కోట్లు కేటాయించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

## వైభవంగా మూల నక్షత్ర మహోత్సవం



లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న మహిళలు

**వర్గల్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో గురువారం మూల నక్షత్ర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి మూల ఉత్సవానికి అంకురార్పణ చేశారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు మంత్రోశ్చరణల మధ్య అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హోమం, లక్ష పుష్పార్చన, చండీ పారాయణం, లక్ష నామార్చన, ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వ్యవ స్థాపక చైర్మన్ చంద్రశేఖరశర్మ సిద్ధాంతి మాట్లాడుతూ మూల నక్షత్రం పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకుంటే అంతా మంచి జరుగు తుందని అన్నారు.



ఐఎస్‌ఓ సర్టిఫికెట్‌ను అందిస్తున్న మంత్రి హరీష్‌రావు

### మూడు ఐఎస్‌ఓ సర్టిఫికెట్లు పొందిన

## ఏకైక మున్సిపాలిటీ సిద్దిపేట

### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
సిద్దిపేట పట్టణ మున్సిపాలిటీ ప్రజలు, పాలకవర్గం, అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి ఫలితంగా మూడు ఐఎస్‌ఓ సర్టిఫికెట్లు వచ్చాయని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని మున్సిపల్ పాలకవర్గాన్ని, అధికారులను అభినందించి సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు ఐఎస్‌ఓ సర్టిఫికెట్లు పొందిన ఏకైక మున్సిపాలిటీ సిద్దిపేట అన్నారు. ఈ సర్టిఫికెట్లు తడి, పొడి, హానికర చెత్తలను వేర్వేరుగా సేకరించి మున్సిపాలిటీకి అందిస్తూ సిద్దిపేట పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా నిలుపుతున్న పట్టణ ప్రజలకు అంకింత చేస్తున్నామన్నారు. సర్టిఫికెట్లు పట్టణ అభివృద్ధిపై మనందరిపై బాధ్యత మరింత పెంచిందన్నారు. సిద్దిపేట పట్టణం వైద్య, విద్య సంస్థలకు నెలవుగా మారిందన్నారు. మున్సిపాలిటీలో చిన్న చిన్న లోపాలు ఉంటే సరి చేసుకుని పట్టణ ప్రజలకు మరిన్ని సమర్థవంతమైన సేవలను అందిద్దామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, గుండ్ల యోగి, గ్యాదరి రవి, సాయి, బిఆర్ఎస్ నాయకులు కాటం రఘు, వంగ తిరుమల్‌రెడ్డి, పయ్యావుల ఎల్లం, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో పటిష్టమైన బందోబస్తు : డీసీపీ



బందో బస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని పటిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని సిద్దిపేట డీసీపీ అడిమ్న్ సందెపొగు మహేందర్ అన్నారు. మహాశివరాత్రి పురస్కరించుకొని మల్లికార్జునస్వామి ఆలయ పరిసరా ప్రాంతాలలో సీపీ శ్వేత ఆదేశాల మేరకు గురువారం బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. బందోబస్తును రెండు సెక్టార్లుగా విభజించడం జరుగుతుందన్నారు. వేలాది తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భక్తుల సౌకర్యర్థం పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలు, టెంపుల్ అవరణలో 80 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ప్రశాంతంగా దేవున్ని దర్శనం చేసుకుని గమ్య స్థానాలకు చేరుకోవాలన్నారు. అయన వెంట ట్రాఫిక్ ఏసీసీ ఫణిందర్, ఎస్‌బి సీఐ రఘుపతిరెడ్డి, ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

## కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి : కలెక్టర్



కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**
18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు తప్పని సరిగా చేయించుకోవాలని జిల్లా పాలనాదికారి రాజర్షిషా సూచించారు. గురువారం చిన్నశంకరంపేట మండల పరిధిలోని చందం పేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత కంటి వెలుగు పథకం ప్రవేశపెట్టిందని, ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోని ఉచితంగా అందించే అద్దాలను తీసుకోవాలని సూచించారు. అవసరమైన ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌గౌడ్, డీఈ పాండు రంగారెడ్డి, పీఆర్ ఎఈ విజయ్, ఎంపీడీవో ప్రవీణ్, మండల వైద్యాదికారి సాయిసిందూ, డీసిఎంఎస్ మాజీ డైరెక్టర్ ఆవుల గోపాల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా త్రిమూర్తి జయంతి వేడుకలు

**జహీరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** పట్టణంలో గురువారం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో త్రిమూర్తి జయంతి మహోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు ముఖ్య అతిథిగా హాజరై జండా ఆవిష్కరణ చేశారు. ఎమ్మెల్యే వెంట ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ ఆత్మకమిటి చైర్మన్ రామకృష్ణరెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం పాల్గొన్నారు.

### డబుల్‌బెడ్‌రూం ఇళ్ల డ్రాలపై

# లబ్ధిదారుల రణరంగం

**- పోలీసుల అదుపులో ఆందోళనకారులు**
**- ఎపిపి ఆఫీసులో అట్టుడికిన డబుల్‌ఇళ్ల భాగోతం**



బుల్‌బెడ్‌రూంల ప్రక్రియ ఆందోళనలో నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

**హుస్నాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
పేదల పేరు చెప్పకుని ఇన్నాళ్ళు వేషాలు వేసిన రాష్ట్ర ప్రభుత్వం అనర్హులకు ఇళ్ళను కేటాయించి డ్రా తీసి డబుల్‌ఇళ్ళను అందించిన విషయంపై విపక్షాల ఆందోళనలు మిన్నంటినా ఇదేమీ లెక్కచేయకుండా అధికారగణం తమ పనితాము చేసుకుపోయిన తీరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రణరంగాన్ని సృష్టించింది. నిఖార్సయన పేదలకు ఇళ్ళు దక్కేవరకు తాము విశ్రమించబోమని హెచ్చరికలు జారీ చేసిన విపక్ష పార్టీలయిన సిపిఐ, బిజెపి, వైఎస్సార్‌టిపి నాయకులను ఆందోళన చేయకుండా మోహరించిన పోలీసు బలగాలు తమ చేతుల్లోకి తీసుకుని ఠాణాకు తరలించగా అధికారులు తమ పనిని తాము సజావుగా చేసుకుని డ్రాలు తీసి లబ్ధిదారుల పేర్లను ప్రకటించడం విశేషం. గత రెండు మాసాలుగా డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ ఎంపిక ప్రక్రియ పలు వివాదాలకు తెరతీసింది. ఇళ్ళ కేటాయింపులో అనర్హులకు ఇళ్ళను కట్టబెట్టారంటూ సిపిఐ, బిజెపి, వైఎస్సార్‌సిపి తెలంగాణ పార్టీలు పలు ఆందోళనలు జరిపి జిల్లా రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో రీసర్వే సైతం హుస్నాబాద్ పట్టణంలో అధకార వర్గాలు నిర్వహించి తుది జాబితాను ప్రకటించగా తిరిగి విపక్షాల డిమాండ్ మళ్ళీ అదే పద్ధతిన రావండతో ఎంపిక చేసిన అధికారులకు ఎంపిక ప్రక్రియ తలనొప్పిగా మారింది. చివరికి అధికార యంత్రాంగం ప్రకటించిన జాబితానే తుది జాబితగా ప్రకటించి డ్రా తీసి ఇళ్లను కేటాయిస్తామని ప్రకటించడంతో విపక్షాలు ఆందోళణకు సిద్ధమయ్యాయి. హుస్నాబాద్‌లో మొత్తం 342 ఇళ్ళకు గాను 264 మందికి డ్రా తీసి ప్లాట్ల వారీగా అధికారులు కేటాయించారు. ఈ రోజు గురువారం డ్రా ప్రక్రియ యుద్ధ వాతావరణాన్ని తలించింది. ఆందోళనకు విచ్చేసిన కామ్రేడ్లను, బిజెపి, వైఎస్సార్‌సిపి తెలంగాణ పార్టీని పోలీసు వర్గాలు అడ్డుకుని ఠాణకు తరలించి డ్రా తీసే వాతావరణాన్ని కల్పించడంతో డ్రా ప్రక్రియ యథాతథంగా అధికారులు కొనసాగించారు. అనంతరం అక్రమ అరెస్టుల విషయంపై సిపిఐ రాష్ట్రసమితిసభ్యులు గడిపె మల్లేష్ మాట్లాడుతూ పేదలకోసం పోరాడుతున్న తమను పోలీసుబలగాలు అక్రమంగా అరెస్ట్ చేసి బొక్కతో తోయడం సమంసం కాదని దీనంతటికి పూర్తిగా హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ బాధ్యత వహించాలని తక్షణమే రాజీనామా చేయాలని గడిపె మల్లేష్ డిమాండ్ చేశారు.

ఇదే తరహాలో బిజెపి నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డిలు సైతం శాసనసభ్యులు సతీష్ తీరుపై మండిపడ్డారు. వైఎస్సార్‌సిపి కోఆర్డినేటర్ అయిలేని మల్లిఖార్జునరెడ్డి సైతం సతీష్‌కుమార్ తీరుపై మండిపడుతూ ఇంతా అన్యాయం తలపెట్టడం భావ్యం కాదని పేదల ఉసురుపోసుకున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గడిపె మల్లేష్‌తో పాటు అయిలేని సంజీవరెడ్డి, జనగామ రాజ్‌కుమార్, బిజెపికి చెందిన బత్తుల శంకర్‌బాబు, కందుకూరి సతీష్ బాబు, చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొనగా హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్, సిఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ మహేష్‌లు బందోబస్తు కార్యక్రమాన్ని చేపట్టారు.

## బిజెపి బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

### కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల



గంగ్వార్‌లో బూత్ కమిటీలను వేస్తున్న కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల సూచించారు. గురువారం పార్లమెంటరీ ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండల పరిధిలోని గంగ్వార్ గ్రామంలో బూత్ కమిటిని నియమించి పార్టీ అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మల్లేశ్ గంగ్వార్ నివాస గృహంలో పార్టీ నాయకులతో కలిసి అప్పహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా 91వ పోలింగ్ బూత్ కమిటిని కేంద్ర మంద్రి నియమించి పార్టీ అభ్యున్నతికి పాటించాల్సిన పద్దతులపై వివరించారు. మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సాగర్, సంగన్నలు తమ అనుచరులతో భారతీయ జనతా పార్టీలో కేంద్రమంత్రి సమక్షంలో చేరినట్లు పార్టీ మండల అధ్యక్షులు ఏక్‌నాథ్ పాటిల్ వివరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, అసెంబ్లి పాలక్ సుగుణాకర్‌రావు, జిల్లా ఇంచార్జి జయశ్రీ, సహ ఇంచార్జి రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నవ జగన్, ప్రహారీ నటరాజ్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ కె జనార్ధన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్, ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, న్యాల్‌కల్ మండల ఇంచార్జి సుధీర్ బండారి, రామచందర్ రారజనర్సింహా, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పొద్దుటూరు శ్రీనివాస్‌గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌చారి, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, ఓంకార్‌యాదవ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

### పేదల సంక్షేమమే బిజేపీ ప్రభుత్వ లక్ష్యం

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** బిజేపీ ప్రభుత్వంలో పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని కేంద్ర మంత్రి పురుషోత్తం రుపాల అన్నారు. గురువారం ఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో రైతులతో భారతీయ జనత పార్టీ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నప్రధానమంత్రిగానరేంద్ర మోడీ ఎన్నికైన తర్వాత మొట్టమొదటగా రైతు లు బాగుంటేనే దేశం బాగుంటుందనే ఉద్దేశంతో రైతుల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గత ప్రభుత్వలు రైతులకు సంబంధించిన అనేక పథకాలు గత 28 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న వాటి గురించి ఏ మాత్రం శ్రద్ధ చూపలే దన్నారు. బిజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న పథకాన్నింటిని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారన్నారు. గుజరాత్‌లో ముఖ్యమత్రిగా ఉన్నపుడు ప్రదాని మోడీ రైతు యాత్ర కార్యక్రమాం చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఒకటై ప్రజలకు మోసం చేసి రైతులకు అనేక ఇబ్బందులకు గురిచే స్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 108 నెంబర్‌కు ఫోన్ చేస్తే ప్రజల కొరకు సేవలం దించే అంబులెన్స్ వస్తుంది కాని దేశ వ్యాప్తంగా పశువుల కొరకు చికిత్సలు అందించే పథకం మన ప్రధానమంత్రి మోడీ 1962 పేరుతో నూతన పథకాన్ని ప్రవశపెట్టారని అన్నారు. ఈ నెంబర్‌కు ఫోన్ చేస్తే మీ ఇంటి వద్దకు అంబులెన్స్ వచ్చి అందులో ఒక డాక్టరు, కాంపౌండర్, సిబ్బంది అందుబాటులో ఉండి పశువులకు చికిత్సలు అంది స్తారన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.విజయపాల్‌రెడ్డి, జనవాడ సంగప్ప, రవికుమార్, బిజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొడ్ల వద్ద నీటి కుళాయిలకు నల్లాలు బిగించని దృశ్యం

## జాతర సమీపిస్తున్న ముందుకు సాగని పనులు

**- కలెక్టర్, ఎమ్మెల్యేల ఆదేశాలు భేఖాతర్**
**- పనుల్లో జాప్యం.. ప్రతి ఏటా ఇదే తతంగం**

**పాపన్నపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణలోనే అతిపెద్ద రెండవ పుణ్యక్షేత్రమైన ఏడు పాయల వనదుర్గా దేవి క్షేత్రంలో మహాశివరాత్రిని పురష్కరించుకుని నిర్వహించే జాతర మహోత్సవాలకు సమయం ఆసన్నమైనా పనుల కల్పనలో అధికారులు విఫలమవుతున్నారని చెప్ప వచ్చు. ప్రతి సంవత్సరం ఇదే తంతు సాగుతున్నా అడిగే నాథులు లేక భక్తులు ప్రయాస పడాల్సి వస్తోంది. పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు ఆదేశించినా అధికారుల్లో చలనం లేకపోవడంతో ఆలయ ఆవరణలో చేపట్టాల్సిన పనుల్లో ఇప్పటి వరకు కేవలం 30 మేర పనులే పూర్తియినట్లు తెలుస్తోంది. జాతరను పురష్కరించుకుని ఉమ్మడి రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుం టూ ఉంటారు. మహాశివరాత్రి పర్వదినం 18వ తారీఖున భక్తులు జరుపుకునేందుకు సమాయాత్తం అవుతున్నా ఆయా శాఖల అధికారులకు అప్పగించిన పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందగా పనులు పూర్తి కాలేకపోతున్నాయి. హరిత హోటల్ పక్కన వేసిన గ్రావెల్ రోడ్డుపై ప్రతి రోజు ట్యాంకర్ల ద్వార నీరు పట్టడంతో దుమ్ము దూళి లేవకుండా చర్యలు తీసుకోవాల్సి ఉన్నా ఇప్పటి వరకు నీరు పట్టిన దాఖలాలు కానరావడం లేదు. దుమ్ము దూళితో భక్తులు డస్ట్ ఎలర్జీకి గురయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్ప వచ్చు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. డ్రైనేజీ క్లీయర్ చేయకుండా గోడలకు సున్నం కొట్టి వదిలేశారు. రాజగోపురం నుంచి ఆలయం వరకు దర్శనానికి వెళ్లే భక్తుల చలవ కోసం ఏర్పాటు చేసే షామియానాల పనులు ఇంకా ప్రారం భమే కాలేదు. జాతరను తిలకించేందుకు ఎల్ఈడి స్క్రీన్ టీవీలు ఏర్పాటుకు నోచుకోలేదు. జాతర ప్రారంభమైన రోజు బిగించి తెల్లవారు తీసేయడానికి ఏకంగా 1లక్ష రూపాయలను చార్జీ చేయడం హాస్యాస్పందంగా ఉంది. జాతరకు ఒక రోజే సమయం ఉన్నా ఇంకా పనులు పూర్తికాకపోతే ఆయా ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పవని చెప్పడం అతిశయోక్తి కాదు.



నత్తనడకన సాగుతున్న పనుల దృశ్యం



ఆలయ ఆవరణలో అపరిశుభ్రంగా ఉన్న దృశ్యం

### మహా శివరాత్రి ఉత్సవాలకు

## ఉమా సంగమేశ్వరాలయం ముస్తాబు

**నాలుగు రోజుల పాటు జరుగనున్న జాతర ఉత్సవాలు**
**పెద్ద సంఖ్యలో హాజరు కానున్న భక్తులు**

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:**
మహా శివరాత్రి జాతర ఉత్సవాలకు మండల పరిధిలోని కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. అదేవిధంగా జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కూడా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

**ఆలయ విశిష్టత**

మండల పరిధిలోని కొప్పోల్ ఉమా సంగమేశ్వరుడు భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగు బంగారంగా ప్రసిద్ధి చెందింది. మండల కేంద్రం నుండి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో నిజాంసాగర్ బ్యాక్ వాటర్‌ను ఆనుకొని ఈ ఆలయం వెలసింది. ఇక్కడి శివలింగం స్వయంభు లింగంగా ప్రసిద్ధి చెందింది. క్రీ.శ. 1341వ సంవత్సరంలో ఈ ఆలయాన్ని అప్పటి సంస్థానాధీశులు రాజారామచంద్రా రెడ్డి వంశస్తులు నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది.

**మహా శివరాత్రి ఉత్సవాలు**

కొప్పోల్ దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా నాలుగు రోజుల పాటు వివిధ కార్యక్రమాలను కన్నుల పండుగలా నిర్వహిస్తారు. 17వ తేదీ శుక్రవారం పుణ్యాహవచనం, 18న శనివారం రుద్రాభిషేకంతో పాటు లింగోద్భవ కాలంలో రుద్రాభిషేకం, 19న ఆదివారం స్వామివారి కళ్యాణోత్సవంతో పాటు సాయంత్రం శకట భ్రమనోత్స వం, 20న సోమవారం పూర్ణాహుతితో పాటు అర్ధరాత్రి రథోత్సవ కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయి.

**ఆర్టీసీ ప్రత్యేక బస్సులు**

జాతర ఉత్సవాల సందర్భంగా ఆర్టీసీ నారాయణఖేడ్ డిపో పెద్దశంకరంపేట బస్టాండ్ నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.



ముస్తాబైన కొప్పోల్ దేవాలయం, (అంతర్ చిత్రంలో) స్వయంభు లింగం

## శివాజీ విగ్రహావిష్కరణకు రావాలి



ఎంపికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న శివాజీ యూత్ సభ్యులు

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో ఈనెల 19వ తేదీన శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి రావాలని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందజేశారు.

ఈ సందర్భంగా శివాజీ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎంపిని కలిసిన వారిలో ఆత్మకమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, జగదేవ్‌పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ దాచారం కనకయ్య, శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



పాపన్నపేటలో శివపార్వతుల కళ్యాణోత్సవం జరుపుతున్న దృశ్యం

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**పాపన్నపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలో గురువారం శివపార్వతుల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం తెల్లవారు జామున పురోహితులు విశ్వనాథ శర్మ నేతృత్వంలో పరమశివుడికి అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించి గణపతి హోమం నిర్వహించారు. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని పువీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపంలో శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ (అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఇబ్బందుల కల్గకుండా గ్రామ సర్పంచ్ గురుమూర్తిగౌడ్, కమిటి బాధ్యులు రవీందర్‌గౌడ్, రాములు, రాజేశ్వర్, రమేష్, దోమకొండ కిషన్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, నిట్టలాక్షప్ప, విట్ట వెంకటేశం, చినరి రాములు తదితరులు తగు సౌకర్యాలు కల్పించారు.

## పోతంశెట్టిపల్లిలో బిజెపి కార్నర్ మీటింగ్




మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి

**కొల్చారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి బీజేపీ కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, మండల బీజేపీ అధ్యక్షులు దయాకర్‌గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు హరీష్, మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్రగౌడ్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు కలీన్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాగరాజుగౌడ్, బూత్ అధ్యక్షులు మురళి, శక్తి కేంద్రం ఇంచార్జులు, బూత్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇళ్లు కూలిపోయిన బాధితులకు పరిహారం అందజేత

**మెదక్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** వర్షాల కారణంగా మెదక్ మండలంలో పాక్షికంగా ఇళ్లు కూలిపోయిన 34 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.3,200చొప్పున మొత్తం 1,08,800 రూపాయలను గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అందజేశారు. అలాగే హవేళిఘనపూర్ మండలానికి సంబంధించిన ఏడుగురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి, మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, మున్సిపల్‌చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, హవేళిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ నవీన్‌కుమార్, మెదక్ నాయబ్ తహశీల్దార్ శ్రీలత, సర్పంచి చెన్నాగౌడ్, వెంకటేశం, ఎంపీటీసీ ప్రభాకర్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, కిష్టాగౌడ్, సాయిరాం, జుబేర్, సాంబశివరావు, రాజు, బాలయ్య, వెంకట్‌రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏదుల్లాపూర్‌లో కంటివెలుగు శిబిరం ప్రారంభం



కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న మదన్‌రెడ్డి, సునితా లక్ష్మారెడ్డి

**మెదక్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మనిషికి కంటి చూపు ఎంతో ముఖ్యమైందని, కంటి చూపు లేకుంటే ప్రపంచాన్నే మనం చూడలేమని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఏదుల్లాపూర్ సర్పంచి కల్లూరి కీర్తన హనుమంతరావుతో కలిసి ఏదుల్లాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, వెల్దుర్తి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సంధ్య, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, సీఐ శ్రీధర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**రాయపోల్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వడ్డేపల్లి, రామారం, వీరారెడ్డిపల్లి, వీరానగర్, అంకిరెడ్డిపల్లి, గొల్లపల్లి, దౌల్తాబాద్ మండలంలోని మాచిన్‌పల్లి గ్రామాలలో శుక్రవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు త్రీఫేజ్ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవ్‌రావు అన్నారు. 33 కెవి లైన్ మరమత్తు పనుల కారణంగా త్రీఫేజ్ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. తిరిగి సాయంత్రం 7 గంటల నుండి త్రీఫేజ్ విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు.దౌల్తాబాద్, రాయపోల్ మండలాల ప్రజలు ఈ అసౌకర్యాన్ని గుర్తించి సహకరించాలని ఆయన కోరారు.

## ఉపాధ్యాయ సేవలో పీఆర్టీయూ సంఘం

**కొల్చారం, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులకు వృత్తిపరమైన సేవలు అందజేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సౌకర్యార్థం గత నాలుగు సంవత్సరాలుగా పీఆర్టీయూ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఉచిత ఇన్‌కమ్ టాక్స్ సేవలు అందజేయడం జరుగుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ తెలియజేశారు. 2022-23 సంవత్సరంకు గాను ఉచిత ఐటీ సేవలను గురువారం జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ భవన్‌లో మెదక్ జిల్లా ప్రధానకార్యదర్శి సుంకరి కృష్ణలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లింగారెడ్డి, మల్లారెడ్డి, రాష్ట్ర బాధ్యులు రామకృష్ణ, బాల అనపోతారెడ్డి, పాపన్నపేట మండల ప్రధాన కార్యదర్శి పంతులు రాజు, రామచంద్రం, కృష్ణ, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



ఉచిత ఇన్‌కమ్ టాక్స్ సేవలు అందజేస్తున్న దృశ్యం

# నేరాలు అదుపునకు సిసి కెమెరాలు తోడ్పాటు

**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

**మెదక్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలోని ఏదుల్లాపూర్ గ్రామంలో రాష్ట్ర మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షులు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కేహెచ్‌ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి కల్లూరి హనుమంతరావు, ఏదుల్లాపూర్ సర్పంచి కల్లూరి కీర్తన హనుమంతరావు సొంత డబ్బులతో 21 సీసీ కెమెరాలను ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, సర్పంచి కీర్తన హనుమంతరావు, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంవల్ల నేరాల అదుపునకు ఎంతో సహకరిస్తాయన్నారు. సొంత డబ్బులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన కేహెచ్‌ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు, సర్పంచి కీర్తన హనుమంతరావును ఆయన అభినందించారు. తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి మాట్లాడుతూ గతంలో నేరాల అదుపునకు ఎంతో ఇబ్బంది ఉండేదని, పోలీసుల విచారణలో కొంత మందికి నష్టం జరిగిందని, గ్రామాల్లో ఇలాంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంవల్ల నేరస్తులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందని, ఎవరు నేరం చేశారో సీసీ కెమెరాల్లో చూసి చెప్పొచ్చన్నారు. పోలీస్ శాఖ తరపున మేము అడిగి పది రోజుల్లోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన కల్లూరి హనుమంతరావు, సర్పంచి కీర్తన హనుమంతరావుకు తూప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న మదన్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కీర్తన హనుమంతరావు

ఈ కార్యక్రమంలో తూప్రాన్ సీఐ శ్రీధర్, శివ్వంపేట ఎస్ఐ రవికాంత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ చంద్రాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, వెల్దుర్తి ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, వంచ భూపాల్‌రెడ్డి, కోదండ కృష్ణాగౌడ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, ఉపసర్పంచి పాండు రంగం, నాయ కులు కల్లూరి వెంకటేష్, సునంద రెడ్డి, యాదిరెడ్డి, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే

**కొమురవెల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రసూలాబాద్ గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి ఆధ్వర్యంలో గురువారం ఆయన గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో నిర్మించిన సీసీరోడ్లు, పల్లెప్రకృతి వనం, డంపింగ్ షెడ్, వైకుంఠదామం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పయనిస్తున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా సహకరించాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, నాయకులు, అధికారులు తలారి కీర్తన కిషన్, సిలివేరి సిద్దప్ప, గీస భిక్షపతి, కాయిత రాజేందర్‌రెడ్డి, సురేష్, శివకుమార్, అనురాధ, మంజుల, కిరణ్, హరీష్, అశోక్, భారతి, శ్రవణ్, రాములు, వరలక్ష్మీ, ఖాజాబీ, సునీత, పచ్చిమడ్ల కనకయ్య, మల్లేశం, అబ్దుల్లా, అశోక్, సుదర్శన్, యాదయ్య, నర్సయ్య, భానుచందర్, మల్లయ్య, కనకయ్య, రాజయ్య, రాజు, యాదయ్య పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి



హరేరామ నామ సంకీర్తన చేస్తున్న భక్తులు

## హరేరామ సంకీర్తనతో మార్మోగిన మునిగడప గ్రామం

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలం మునిగడప గ్రామంలో గురువారం భవానంద విశ్వనాథగురుదేవుల అనుగ్రహంతో పాండురంగాశ్రమం ఆధ్వర్యంలో శతకోటి హరేరామ నామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. హరేరామ హరేరామ నామజపం దాదాపు 500 మంది భక్తులతో నిర్వహించడంతో గ్రామం రామ నామంతో మారుమ్రోగింది. వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హరేరామ నామ జప యజ్ఞంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 12 గంటల పాటు అఖండ నామ సంకీర్తన జరిగిందని తెలిపారు. రామనామ సంకీర్తన చేయడం వల్ల సుఖసంతోషాలతో జీవిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిగడప గ్రామ మాజీ సర్పంచ్ పబ్బ రవిగౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు గుర్రం శ్రీధర్, బిఎస్ఆర్‌కెఎస్ జిల్లా అధ్యక్షుడు బిక్షపతి, గ్రామస్తులు మల్లేశం, చంద్రమౌళి, పాండురంగ ఆశ్రమ జగదేవ్‌పూర్, తిమ్మాపూర్, దౌలాపూర్, బొర్రగూడెం, కొండాపూర్, లక్ష్మాపూర్, ఎర్రవల్లి, వర్ధరాజ్‌పూర్, మునిగడప గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి

**మర్కుక్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన రుద్రారం రాములు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## ఉమామహేశ్వరస్వామి ఆలయ స్వాగత తోరణం పనులు ప్రారంభం

**మర్కుక్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలోగల ప్రాచీన ఉమామహేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించిన స్వాగత తోరణం నిర్మాణ పనులను గురువారం సర్పంచ్‌లు మంజుల శ్రీరాములు, లక్ష్మిరాములుగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలుతీర్చే ఉమామహేశ్వరస్వామి ఆలయం స్వాగత తోరణం పనులు త్వరితగతిన పూర్తయి అందుబాటులోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు కొండల్‌రెడ్డి, మహేష్, దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్‌గుప్త, వార్డు సభ్యులు హరికృష్ణ, స్వర్గం శ్రీనివాస్, గ్రామస్తులు నర్సింలు, బాలరాజు, పురోహితులు వీరేశం, యువకులు, భక్తులు పాల్గొన్నారు.



స్వాగత తోరణం పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న దృశ్యం

# తెలంగాణ అభివృద్ధి సిఎం కెసిఆర్‌తోనే సాధ్యం

**మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి**

సయ్యద్‌నగర్ వద్ద కెనాల్‌ను పరిశీలిస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులు



**రాయపోల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి సిఎం కేసిఆర్‌తోనే సాధ్యమౌతుందని, వచ్చే ఎన్నికల్లో మళ్లి మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు, సిద్దిపేట బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు.గురువారం రాయపోల్ మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి, సయ్యద్‌నగర్ గ్రామాల శివారులోని కొండపోచమ్మ సాగర్ నుండి రామాయంపేటకు వెళ్లే కెనాల్‌ను ఆయన పరిశీలించారు. అంతకుముందు రాంసాగర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాగి చంద్రం కుమారుడు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్, సాగునీరు అందించేందుకు దుబ్బాక నియోజకవర్గానికి మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులతో దుబ్బాక నియోజకవర్గానికి నీరు అందేంచేందుకు కృషి చేస్తున్నారన్నారు.ఆకుపచ్చ తెలంగాణనే సిఎం కెసిఆర్ లక్ష్యమని ఆయన అన్నారు.అతి త్వరాలోనే కొండపోచమ్మ సాగర్ నుండి నీటిని విడుదల చేసి దౌల్తాబాద్, రాయపోల్ మండంలోని చెరువులు, కుంటలు నింపుతామని అన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, రాయపోల్ మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వెంకట నర్సింహారెడ్డి, దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా,దౌల్తాబాద్ వైస్ ఎంపీపీ అల్లి శేఖర్‌రెడ్డి, ఉమ్మడి మండలాల రైతు బంధు అధ్యక్షులు రేకుల మున్నా, స్టీవేన్‌రెడ్డిలు, తిరుమలపూర్ ఎంపీటీసీ బండారు దేవేందర్, మల్లేశం పల్లి సర్పంచ్ దార సత్యనారాయణ, పెద్ద అరేపల్లి సర్పంచ్ కరుణాకర్, నాయకులు రాజిరెడ్డి, మల్లారెడ్డి, ఇప్ప దయాకర్, తీగుళ్ల స్వామి పాల్గొన్నారు

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/దుబ్బాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల్లో ఉన్న కంటి సమస్యలను దూరం చేసే లక్ష్యంతో సిఎం కెసిఆర్ కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించారని పట్టణ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు అన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గురువారం 10వ వార్డు బ్రాహ్మణ పరిషత్ భవనంలో కౌన్సిలర్ బాల్‌లక్ష్మీరాజేశంతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం కంటి అద్దాలు అవసరం ఉన్న వారికి వెంటనే అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఈ రంజిత్, ఎఎన్ఎంలు, అర్పీలు, మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



కంటివెలుగును శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంజుల

**దుబ్బాకలో...**

దుబ్బాక మండల పరిధిలోని చీకోడు గ్రామంలో సర్పంచ్ తౌవుడ శ్రీనివాస్, ఎంపిటిసి లచ్చుమ్మగారి రాంరెడ్డి అధ్వర్యంలో కంటి వెలుగు శిబిరాన్ని జడ్పీటిసి కడతల రవీందర్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ చింత జ్యోతికృష్ణ, ఎంపిడివో భాస్కరాశర్మ, ఎంపిఓ నరేందర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం దృష్ట్యా కంటి వెలుగు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. 18 ఏళ్లునిండిన ప్రతిఒక్కరూ కంటి వెలుగు పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ అధ్యక్షుడు కొంగరి ముక్తరెడ్డి, కో-అప్షన్ సభ్యులు ఎం.డి.ఇస్మాయిల్, అంగన్‌వాడీ టీచర్లు, ఐకెపి సిబ్బంది, అశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాగా దుబ్బాక మున్సిపాలిటీలోని 17వ వార్డులో గంగపుత్ర సంఘ భవనంలో కంటివెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ గన్నె వనితభూంరెడ్డి, కౌన్సిలర్లు పులిగారి కల్పన ఎల్లం, కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డిలు ప్రారంభిచారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు నాగరాజు

## పంటకు నీరివ్వకపోతే నిరాహారదీక్ష చేస్తా

**కాంగ్రెస్ నేత నాగరాజు**

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** కోట్ల రూపాయాలతో నిర్మించిన రంగనాయకసాగర్, అనంతగిరి, కొండపోచమ్మసాగర్‌లను అగమేఘాల మీద ప్రారంభించిన ప్రభుత్వం వాటి ద్వారా చెరువు, కుంటలకు కాలువలను తవ్వటం మర్చిపోయారని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. గురువారం చిన్నకోడూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రంగనాయకసాగర్, అనంతగిరి, కొండపోచమ్మ సాగర్ నుంచి ఆయా నియోజకవర్గాల పరిధిలోని ప్రతి చెరువు, కుంటలకు కాల్వలు తవ్వి కాళేశ్వరం నీటితో నింపాలన్నారు. అయా రిజర్వాయర్లలో నీరు ఉండి ఉపయోగించుకోలేకపోతున్నామన్నారు. బావుల్లో, బోర్లలో భూగర్భ జలాలు తగ్గిపోయి పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. మంత్రి హరీష్‌రావు వెంటనే స్పందించి ప్రతి చెరువు, కుంటల్లో నీరు నింపేలా చూడాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తామన్నారు. బిఆర్ఎస్ సర్కారు రైతులను మోసం చేయడమే పనిగా పెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మీసం మహేందర్, సందబోయిన పర్శరాములు, ఉడుత ప్రశాంత్, బాబు, రాజు పాల్గొన్నారు.

## కళాకారులకు ప్రోత్సాహం

**తొగుట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంకటరావుపేటలో గురువారం కంకణాల చెన్నమ్మ రామయ్య, పోచవ్వ నరసయ్యల జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు గణపతి భజన మండలికి ప్రోత్సాహకంగా బాగోతంలోని స్త్రీ పాత్రలకు వేషధారణ దుస్తులు, రూ. 5,116 నగదును అందించారు. కొన్ని ఏళ్ల నుంచి వెంకట్రావుపేట కళలకు, సంప్రదాయాలకు పెట్టిందిపేరు అన్నారు. కాలక్రమేణా కళలు కనుమరుగువుతున్నాయన్నారు. కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కంకణాల వెంకటయ్య, సాయవ్వ, అంజనేయులు,అర్చన, అశ్విన్ రాజ్, దీక్షితులు, గణేష్‌గౌడ్, బొగ్గుల బాలయ్య, గజ్వేల్ స్వామి పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే రసమయి

**బెజ్జంకి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తోటపల్లి, వీరాపూర్, లక్ష్మీపూర్, బేగంపేట, వడ్లూరు గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటించి పలువురు లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాలుగా ఎన్నోగొప్ప పథకాలతో అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు లింగాల నిర్మల, గన్నమనేని అనితరావు, ముక్కిస తిరుపతిరెడ్డి, చింతలపల్లి సంజీవరెడ్డి, నలువాల అనిత, పాకాల మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, నల్లగొండ లక్ష్మీ, ముక్కిస పద్మ, శ్రీనివాస్‌గుప్తా, తిరుపతి, శ్రీనివాస్‌రావు, శేఖర్‌బాబు, మధు, తిరుపతి, సుదర్శన్, మోహన్, అర్జున్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**రాయపోల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామారం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజలింగం వారి కుటుంబాన్ని పరామర్శించి 4 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు.పరామర్శించిన వారిలో రాయపోల్ మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు బండ్ల స్వామి తదితరులు ఉన్నారు.

## ఉచిత కోచింగ్ క్లాసులు ప్రారంభం

**గజ్వేల్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):** టివైఆర్ ఫౌండేషన్ గ్రంథాలయం, విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అన్ని పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ తరగతులను నిర్వహించేందుకు గురువారం టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ టి.రాజు ప్రారంభించారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కోల జనార్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫౌండేషన్ చైర్మన్ రాజు మాట్లాడుతూ ప్రస్తుతం గజ్వేల్ నుండి వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పరీక్షలకు సన్నద్ధమవుతున్నారని, వీరందరికీ చదువుకోవడానికి సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పేద నిరుద్యోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలనే ఉద్దేశంతో గ్రంథాలయం, విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. వీటితో పాటు అన్ని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గజ్వేల్‌తో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తలకొక్కుల ప్రభావతి, ప్రధాన కార్యదర్శి తలకొక్కుల రాహుల్, డాక్టర్ పి.కృష్ణదయాసాగర్, విజయలక్ష్మి, ఎన్.శ్రీనివాస్, టివైఆర్ అడ్వైజర్ టి.రోహిత్, మాస్టర్‌జి తుమ్మ శ్రీనివాస్, శంకర్, రమణాకర్, కృపానందం, అరవింద్, బాల్‌నర్సయ్య, వినోద్‌చారి, విజయమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సికింద్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిఈవోగా గిరిధర్‌రెడ్డి, డిప్యూటి డిఈవోగా నవీన, ఎంఇవోగా భవాని, హెచ్‌ఎంగా కావేరి, ఉపాధ్యాయులుగా శ్రవణి, మహేశ్వరీ, మానష, నవ్య, రచన, అభిషేక్, రాహుల్, శశిధర్, స్వామిలు వ్యవహారించారు. అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహారించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మొసర్ల జయవర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బాల్‌లింగం, ఉపాధ్యాయులు తిరుపతి, రజిత, చంద్రప్రసాద్, శ్రీనివాస్, సరిత, మాధవిలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగంపేటలో ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం

**-1 లక్షా 50 వేల రూపాయల ఆస్థి నష్టం**

**కొల్చారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో ప్రమాదశాత్తు పూరిగుడిసె దగ్ధమైంది. సుమారు 1 లక్షా 50 వేల రూపాయల ఆస్థి నష్టం జరిగింది. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో ప్రమాదశాత్తు గ్రామానికి చెందిన చెందిన మంగలి నర్సింలు నివాస పూరి గుడిసె బుధవారం రాత్రి దగ్ధమైంది. గుడిసెలోని బీరువా, ఫ్రిడ్జ్, బియ్యం, 80 వేల రూపాయల నగదు, నిత్యావసర సరుకులు మొత్తం ఆగ్నికి ఆహుతయ్యాయి. తమను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు మంగలి నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి ఆర్ఐ శ్రీహరి సర్పంచి బండి సుజాత రమేష్, కంచర్ల నాగరాజు, ఉప సర్పంచి మచ్చ శ్రీనివాస్‌లతో కలిసి పరిశీలించి పంచనామా నిర్వహించారు.



దగ్ధమైన పూరిగుడిసెను పరిశీలిస్తున్న ఆర్ఐ శ్రీహరి, సర్పంచి బండి

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో చైర్‌పర్సన్



పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్ జూలకంటి శ్వేతపాండురంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ, కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ రాధబాలకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, జంగం శేఖర్ పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణల తొలగింపు

(వార్తకు స్పందన)



అక్రమ కట్టడాలను పరిశీలిస్తున్న కమిషనర్

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
ప్రభుత్వ ఆదేశాలు బేఖాతారు అనే వార్తా శీర్షికకు శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ స్పందించి శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను గురువారం తొలగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

## మల్లికార్జున స్వామి ఊరేగింపు



**తలకొండపల్లి ఫిబ్రవరి16,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ మల్లప్ప గుట్ట మల్లికార్జున స్వామి వారి ఊరేగింపు సర్పంచ్ తిప్పిరెడ్డి స్వప్న భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్, ఉప సర్పంచ్ వరలక్ష్మి రామాంజనేయులు, వార్డు సభ్యులు మల్యా నాయక్, రమేష్ నాయక్, ఈదపరెడ్డి, కృష్ణా రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి, మల్లేష్ నాయక్, సత్యనారి, పర్వతాలు యువకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## నర్సప్పగూడ వెంకటగిరి కొండల్లో...
## మహాశివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

-యుద్ధ ప్రాదిపదికన పనులు కొనసాగింపు



నర్సప్పగూడ గుట్టపై భక్తుల సౌకర్యార్థం చేపట్టిన చర్యలో స్థానిక ప్రజాప్రతినిధుల దృశ్యం

**నందిగామ ఫిబ్రవరి16,ప్రభాతవార్త :**
నందిగామ మండలం నర్సప్పగూడలో ఉన్న పరమ పవిత్ర శ్రీ వెంకటగిరి కొండల్లో వెలిసిన శ్రీ శివాలయాన్ని దర్శించుకోవడం కోసం భక్తుల సౌకర్యార్థం ఉప సర్పంచ్ కాట్న శేఖర్, మాజీ ఉప సర్పంచ్ రవిందర్ లు, గ్రామస్థుల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కల్గకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చెపట్టారు. నర్సప్పగూడ సర్పంచ్ గొవింద్ అశోక్ పరమ పవిత్రమైన ఈ ప్రదేశాన్ని అన్ని హంగులతో ,అత్యాధునిక సౌకర్యాలతో పిక్నిక్ ప్రదేశంగా తీర్చిదిద్దాడానికి ఎంతో కృషి చేశారు. మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని గ్రామ భక్త జనులు ,భక్తులు, విజయవంతం చేయడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఎది ఎమైన నందిగామ మండలంలోని అత్యంత పవిత్రతను కల్గి ఉన్న ఈ ఆలయానికి భక్తులు వసేనత కొరుకున్న కోరికలు తీరుతాయని భావిస్తున్నారు

## సామాన్య యువకుడికి ఇంటర్‌నేషనల్ స్టార్ అవార్డు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త) :** కృషి ఉంటే ఏదైన సాధించవచ్చు అనే నమ్మకంతో తనకు నచ్చిన రంగంలో రాణిస్తు ప్రభుత్వ పాఠశాలల్లో, షాద్‌నగర్ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో చిన్నారులకు డ్యాన్స్ నేర్పిస్తు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామానికి చెందిన శ్రీశైలం సేవలను గుర్తించిన వంశీ ఈవెంట్స్ మోర్డు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 2022 -23 సంవత్సరానికి గాను ఇంటర్‌నేషనల్ స్టార్ అవార్డును అందజేశారు. ఈ అవార్డు కార్యక్రమంలో సిని నటి సంధ్య జనక, జుబేదఅల్లీ, ఏసీపీ రామదాసు, మోర్డు పౌండర్ డా॥ ఎ.శ్రీనివాస్‌ల సమాక్షంలో ఈ అవార్డు స్వీకరించినట్లు కోరియోగ్రాఫర్ శ్రీశైలం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... షాద్‌నగర్ నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా డాన్స్ మాస్టర్‌గా నచ్చిన రంగాన్ని ఎంచుకొని రాణిస్తున్నానని, తనతో పాటు ఇతరులకు సహితం డ్యాన్స్ నేర్పిస్తు టీవీ, సినిమా రంగంలో చిన్న చిన్న పాత్రలు పోసిస్తున్నాని ఆయన తెలిపారు. అదేవిధంగా కరోనా సమయంలో సహితం ఎంతో మందికి తన వంతు సహాయ సహాకారాలు అందించడం జరిగిందని, తన సేవాను గుర్తించిన మోర్డు ఆర్గనైజేషన్ వారు ఈ అవార్డు అందజేశారని అన్నారు. తనకు అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా ని, రాబోయే రోజుల్లో మరింత మందికి సేవ చేయడానికి సిద్దంగా ఉ న్నాని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లోని చిన్నారులకు ఎ న్నో నృత్య ప్రదర్శనలు నేర్పిస్తూ వారిలోని కళాకారులను బయటకు తీసుకురావడానికి కృషి చేస్తున్నాని అన్నారు. కమ్మదనం గ్రామానికి చెందిన సామాన్య యువకుడికి ఇంటర్‌నేషనల్ స్టార్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని పలువురు గ్రామస్థులు శ్రీశైలంను కొనియాడుతున్నారు.



అవార్డు పొందుతున్న శ్రీశైలం.

# ఆయుష్మాన్ భారత్ కోసం నమోదు చేసుకోండి

**కొత్తూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
కొత్తూర్ పురపాలిక పరిధిలోని తిమ్మాపూర్‌లో బీజేపీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ అమ్డాపురం నరసింహగౌడ్ ఆధ్వర్యంలో పేదల ఆరోగ్య సంరక్షణకై కేంద్ర ప్రభుత ్వం అమలు పరుస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా లబ్దిపొందేందుకు ఆయుష్మాన్ భారత్ కార్డుల జారీకై పేదలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు అందె బాబయ్య, దేపల్లి అశోక్‌గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు పాలమూర్ విష ్ణవర్దన్‌రెడ్డి, బీజేపీ యువనాయకులు మిథున్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఏ.రణదీర్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ అమ్డాపురం నరసింహగౌడ్ మాట్లాడుతూ.... ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన అనేది భారత ప్రభుత్వం యొక్క జాతీయ ప్రజారోగ్య బీమా నిధి అని దేశంలోని తక్కువ ఆదాయాన్ని సంపాదించే వారికి ఆరోగ్య బీమా కవరేజికి ఈ పథకం ఉచిత ప్రాప్యతను అందిస్తుందని, ఈపథకం ద్వారా లబ్దిపొందేందుకు దేశంలో దారిద్రరేఖకు దిగువన ఉన్న దాదాపు 50శాతం మంది ఈపథకానికి అరు ్హలన్నారు. పథకాన్ని ఉపయోగించుకునే వ్యక్తులు కుటుంబ వైద్యుడి నుండి వారి స ్వంత ప్రాథమిక సంరక్షణ సేవలను పొందుతున్నారన్నారు. ఎవరికైన అదనపు సంరక్షణ అవసరమైనప్పుడు పీఎం-జెఏవై నిపుణుల చికిత్స అవసరమైన వారికి ఉచిత ది ్వతీయ ఆరోగ్య సంరక్షణను, ఆసుపత్రిలో చేరాల్సిన వా రికి తృతీయ ఆరోగ్య సంరక్షణను అందిస్తుందన్నారు. భారతదేశంలో ఇతర



ఆయుష్మాన్ భారత్ పత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

రాష్ట్రాల్లో 2018లోనే అమలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం కారణంగా అలస్యంగా అమలులోకి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కుల, మత బేధాలు లేకుండా నేరుగా పేదల కోసం ఈపథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పిట్టల శేఖర్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, బీజేపీ ఉపాధ్యక్షులు బొడ్డు జగన్, కార్యదర్శులు కోస్గి మల్లేష్, రాఘవేందర్‌రెడ్డి, పెద్దాపురం కృష్ణగౌడ్ తదితరులు ఉన్నారు.

# బిజెపి నిధులతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు : పోరెడ్డి అర్జున్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పోరెడ్డి అర్జున్‌రెడ్డి

**యాచారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేటాయించిన నిధులతోనే రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మ ంథన్‌గౌరెల్లి గ్రామంలో నడికుడి కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా గోస - బిజెపి భరోసా కార్నర్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న నిధులతోనే పథకాలు నడుస్తుంటే ఇందుకు విరుద్ధంగా రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం మేమే చేశామని చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. 24 గంటల కరెంట్ ఇస్తామని చెప్పి పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నేటి వరకు ఒక్కరికి కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. రైతుబంధు పథకం ప్రవేశపెట్టి ఎరువులు, విత్తనాలపై సబ్సిడీలు ఎత్తివేశారన్నారు. అకాల వర్షాలు వచ్చి పంట నష్టపోతే నష్టపరిహారం ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు తాంద్ర రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమని, రాష్ట్రంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ నారాయణయాదవ్, అసెంబ్లీ కన్వీనర్ ఎన్ను యాదగిరిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి శ్రీధర్‌గౌడ్, సపావత్ గణేష్, రవీందర్, జగదీష్‌తో పాటు బూత్ అధ్యక్షుడు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు దళారీల బారిన పడకుండా ప్రభుత్వం ఆదుకోవాలి

**-కౌలు రైతులకు రైతుబంధు,రైతుభీమా అమలు చేయాలి**
**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**
రైతులు దళారీల బారిన పడకుండ పండించిన పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, అదే విధంగ కౌలు రైతులకు రైతుబంధు, రైతుభీమా అమలు చేయాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి సామల వెంకట్‌రెడ్డిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం శామీర్‌పేట మండల కేంద్రంలోని ఆర్టీసి బస్‌స్టేషన్ ప్రాంగణంలో (బస్టాండ్ వద్ద) తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో 2023డైరీని జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి సామల వెంకట్‌రెడ్డిలు పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగ సాయిలుగౌడ్, వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ పత్తి, మిర్చి, వరి తదితర పంటలకు గిట్టుబాటు ధర నిర్ణహించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దళారీల బారిన పడకుండ రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కౌలు రైతులు కౌలు చెల్లిస్తూ రైతులు పెట్టిన పెట్టుబడికి సమానమైన పెట్టుబడి పెట్టటంతో నష్టపోయి రైతులు ఆత్మహత్యలకు పాలుపడుతున్నారన్నారు. కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వాలని కౌలు రైతులకు జీవిత భీమా వర్తింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని



శామీర్‌పేటలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగిన దృశ్యం

సాయిలుగౌడ్, వెంకట్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ దశరథ, జిల్లా అధ్యక్షులు నిమ్మల నర్సింహ్మా, జిల్లా ఉపాధ్యక్షులు టి.రాములుగౌడ్, శామీర్‌పేట మండల సిపిఐ కార్యదర్శి వెంకటాచారి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి గూడ గ్రామ ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా బంటు లిక్ష్మమ్మ



**మొయినాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
నాగిరెడ్డి గూడ గ్రామ ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా బంటు లక్ష్మమ్మను నియమించారు, మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డి గూడ సర్పంచ్ వర్ధన్ మరణించడంతో ఆ స్థానానికి తిరిగి ఎన్నికలు జరుపాల్సింది కాని ఎన్నికలు జరిపించ కుండా ఉప్ప సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సురెందర్ గౌడ్‌ను ఆపద్బాందవ సర్పంచ్‌గా నియమించి, 8 వార్డు సభ్యురాలైన లక్ష్మమ్మను ఉప్ప సర్పంచ్‌గా నియమించారు, గ్రామ సర్పంచ్ ఎస్సీ రిజర్వేషన్ సర్పంచ్ కావడంతో చాల రోజుల నుండి వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు ఎన్నికలైనా నిర్వహించాలి, లేదంటే ఎస్సీ కులానికి చెందిన వారికి మాత్రమే సర్పంచ్ బాధ్యతలు అప్పజెప్పాలని ఎన్నికల కమీషన్‌కు పిర్యాదుచేసినా ఫలితం రాలేదు, దానితో గ్రామ పంచాయితీ కార్యాలయంలో వార్డు సభ్యులందరు కలిసి తీర్మాణించుకోని కచ్చితంగా ఎస్సీ రిజర్వేషన్ కొటాలో ఎస్సీలు మాత్రమే ఉండాలని డిమాండ్ చేస్తు ఏకగ్రీవంగా 8 వార్డు సభ్యురాలైన బంటు లక్ష్మమ్మను ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా నియమించడం జరిగింది, ఈ కార్యాక్రమంలో గ్రామ వార్డు సభ్యులు గ్రామస్థులు తధితరులు పాల్గొన్నారు,

## కొర్రెముల గ్రామాభివృద్ధికి నిధుల కేటాయింపు పట్ల హర్షం



కొర్రెముల గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించినందుకు మంత్రి మల్లారెడ్డిని కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపిన గ్రామ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**
మండలంలోని కొర్రెముల గ్రామాభివృద్ధి కొరకు 27.50 లక్షల నిధులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి మంజూరు చేసినందుకు మంత్రిని గురువారం కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు గ్రామ సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్ గౌడ్ తెలిపారు. కొర్రెముల గ్రామాభివద్ధిలో భాగంగా క్రీడా ప్రాంగణ అభివృద్ధికి 20 లక్షల రూపాయలు, మరో ఏడున్నర లక్షల రూపాయలు క్రీడాకారులకు పరికరాల కొనుగోలుకు అందజేసినట్లు తెలిపారు. క్రీడాభివృద్ధి కొరకు నిధులు కేటాయించినందుకు మంత్రిని శాలువా కప్పి అభినందనలు తెలిపినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ బొడ్డు నాగార్జున, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు దొంకెని బిక్షపతి గౌడ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తక్కళ్లపల్లిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ కంబాలపల్లి సంతోష రమేష్

**యాచారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**
మండల పరిధిలోని తక్కెళ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం సర్పంచ్ కంబాలపల్లి సంతోష రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని 18 సంవత్సరాలు పైబడిన వారంతా శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో ప్రజల కంటి సమస్యలు పరిష్కరించేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కుందవరం సుమతం లోహిత్‌రెడ్డి, వార్డు సభ్యులు సత్యనారాయణ, దశరథ, రాఘవేందర్, డాక్టర్ ప్రియాంక, ఎఎన్‌ఎం రమణ, హంసమ్మ, ఆశా వర్కర్లు ముక్తాభాయ్, జంగమ్మ, అరుణ, అంగన్‌వాడీ టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నంది వనపర్తి ఓంకారేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**యాచారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి ఓంకారేశ్వరాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. మహాశివరాత్రి శని త్రయోదశి నాడు రావడంలో ఆలయంలో ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు స్వామికి ప్రత్యేకంగా తైలాబిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ తైలాభిషేకంలో పాల్గొంటే ఏలినాటి శని అరిష్టం, శని కంటక, శని మృత్యువాత, దీర్ఘకాలిక వ్యాధులు తొలగుతాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పప్పు కృష్ణమూర్తి, ఈవో దేవరశెట్టి ప్రవీణ్‌కుమార్‌లు తెలిపారు. మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, తైలాభిషేకం, కళ్యాణ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.



ఓంకారేశ్వరాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తుల దృశ్యం

## దోమలో రక్తనమూన పరీక్షలు

**దోమ. పిబ్రవరి 16 ప్రభాతవార్త :**
వ్యక్తి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునేందుకు రక్తపరీక్షలు ఎంతో అవసరం అని దోమ సర్పంచ్ కె.రాజిరెడ్డి అన్నారు. గురవారం నాడు దోమ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు జరుపగా ముఖ్యఅతిదిగా హజరై రక్త పరీక్షలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో దోమ ఆసుపత్రి రక్త నమూనాలు, పరీక్షలు చేయడంలో మెదటి స్తానం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత రోగు లకు పైసా ఖర్చు లేకుండా ఉచితంగా మెరుగైన సేవలు అందించడము జరుగుతుందనిఅన్నారు. రక్త పరీక్షలకు వేల రూపాయలు ఖర్చు అవుతాయని అలాంటి పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం ద్వారా అందరు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఆసుపత్రి వైద్యురాలు విద్య మాట్లాడుతూ రక్త పరీక్షల ద్వారా కిడ్నిపంక్షన్, షుగర్, బీపి, థైరాయిడ్, రక్తప్రసరణ, కొలేస్ట్రాల్ తదితర రోగాలను నిర్ధారించేందుకు పరీక్షలు జరుపుకోవాలని అన్నారు. వ్యాది నివారణ కోసం మందులు వాడి తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గోన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ అందజేత



విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ అందజేస్తున్న చైర్‌పర్సన్

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ సామగ్రి అందజేశారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.... విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ శ్వేతాపాండురంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారుమ్రోగిన గాలిగూడ



ఇరుముడి కడుతున్న గురుస్వామి భూపాలచారి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 16,(ప్రభాతవార్త):**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామంలో శివస్వాములు నిర్వహించిన ఇరుముడి పూజ కార్యక్రమంతో గ్రామం మొత్తం శివనాయ స్మరణతో మారుమ్రోగింది. గ్రామానికి చెందిన దాదాపు 50మంది శివస్వాములు శివ మాలలు దరించి మండల, అర్ధమండల దీక్షలకు పూనుకున్నారు. మాలలు వేసిన స్వాములు మహాశివరాత్రితో ముగియనుండగా గురువారం ఇరుముడి తీసుకుని శ్రీ భ్రమరాంభసమేత మల్లికార్జునస్వామి సన్నిదికి బయలు దేరారు. ఈ సందర్భంగా గురుస్వామి కమ్మరి భూపాలచారి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇరుముడి తీసుకువెల్లే స్వాములు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. స్వామి సన్నిది చేరేంతవరకు స్వాములు నిష్టతో ఉండాలని తెలిపారు. మహాశివరాత్రి రోజు మాత్రమె మాల విసర్జన చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య, కొండి యాదయ్య, నర్సింహులు, వెంకట్‌రాములు, లింగం, బుగ్గయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కమలాకర్‌రావు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 16,(ప్రభాతవార్త):**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూటీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాదాన్యత ఓటు వేయాలని పీఆర్‌టియుటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిరెపల్లి కమలాకర్ రావు అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల, ఎదిర, ఇంద్రానగర్, చౌదరిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు గురుకుల పాఠశాల ఇంద్రానగర్ ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డి కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టియుటిఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సామల మహెందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సింహులు, జగన్, శ్రీధర్‌రెడ్డి, సర్వమంగళ, నరేందర్, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం



కరపత్రాలను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కడ్తాల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**
ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధి చేపట్టిన భారత్ జోడోయాత్ర సందేశాన్ని ప్రతి ఒక్కరికి చేరాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం గురువారం కడ్తాల్ మండలం నాగిరెడ్డిగూడ తండాలో కాంగ్రెస్ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే కార్యక్రమాలను తెలియజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిక్యానాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నర్సింహా ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు విటలయ్యగౌడ్, జహంగీర్ బాబా, సర్పంచ్‌లు సేవ్యబావోజీ, రాములు నాయక్, పోతుగంటి శంకర్, పాండునాయక్, దేవ్‌సింగ్, జనార్ధన్‌గౌడ్, రమేష్, పవన్, జాన్‌రెడ్డి, ఫారూఖ్, సేవ్యనాయక్, పత్య, పూర్య, కీర్య, దొలి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం.

**షాద్‌నగర్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త) :**
తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆరన జన్మదినోత్సవాన్ని పురస్కారించుకొని షాద్‌నగర్ ఎమ్మెలేన అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం షాద్‌నగర్ పట్టణంలోన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో మెగారక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మార్కెట్, పీఏసీఎస్ అధ్యక్షులు, డైరెక్టర్లు అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు వార్డుసభ్యులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యదర్శులు హాజరై రక్తదాన శిభిరాన్ని విజయ వంతం చేయాలని వారు ప్రకటనలో పేర్కొన్నారు.


కంటివెలుగు కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్, గ్రామస్థులు

## నవాబుపేటలో కంటి వెలుగు ప్రారంభం

**హత్నూర జనవరి 16,ప్రభాతవార్త:** హత్నూర మండలం నవాబుపేట గ్రామంలో గురువారం కంటివెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ వెంకటపురం మల్లేశం ఆద్వర్యంలో ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం ప్రతిష్టాత్మకమైనదని అన్నారు. కంటి సమస్యలు ఉన్న వారికి ఏంతో ప్రయోజనకరంగా ఉందిని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మల్లేశం కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రంగంపేట హరిబాబు,దప్పు మొగులయ్య,కంకరి మల్లేశం,ఎర్రోల్ల గంగయ్య,హత్నూర ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రజని,రమమణి,స్థానిక రేషన్ డీలర్ జహిరోద్దిన్,అంగన్‌వాడి టీచర్ అతర్‌సుల్తానా,పంచాయతీ కార్యాదర్శి శిరిష ,వైద్య సిబ్బంది సంపూర్ణ, గౌరమ్మ, గ్రామస్థులు పాల్గోన్నారు.

## గురుకులంలో ఘనంగా సేవాలాల్ జయంతి


గురుకుల పాఠశాలలో సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలను జరుపుకంటున్న ప్రిన్సిపాల్, విధ్యార్థులు తదితరులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 16.ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారాయణాపూర్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ మమత, రామేశ్వరి అమ్మ, అధ్వర్యంలో విధ్యార్థులతో కలిసి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంత్ శ్రీ సేవాలాల్ అడుగు జాడల్లో పయనించాలని ఆయన సమాజానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మమత, రామేశ్వరి అమ్మ తో పాటు రాధిక,. గాయిత్రి, విజయలక్ష్మి, బాగ్యలత, విజయలక్ష్మి,ప్రతిభ, మంజుల, ప్రశాంతి, ఇంద్రజ, సాలీ తదితరులు పాల్గొన్నారు.

## దృష్టి లోప నివారణకే కంటి వెలుగు కార్యక్రమం

**సర్పంచి సుజాత రమేష్, ఎంపీపీ మంజుల కాశీనాథ్**


కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కొల్చారం, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:**
దృష్టి లోప నివారణకు ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కంటి సమస్యలను పరిష్కరించుకోవాలని రంగంపేట గ్రామ సర్పంచి బండి సుజాత రమేష్, ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్‌లు అన్నారు. గురువారం మండల పరిధలోని రంగంపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్, గ్రామ సర్పంచి బండి సుజాత రమేష్‌లు ప్రారంభించారు. అనంతరం కంటి వెలుగు పరికరాలను పరిశీలించి కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, దృష్టి లోప నివారణకు కంటి వెలుగు కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్కుల సురేష్, గ్రామ యువత విభాగం అధ్యక్షులు ఉసికె సుధాకర్ ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంపీటీసీ గోకని మాధవి రాజాగౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపరింటిండెంట్ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, కారోబాద్ వంశీ, దశరథ్, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా విద్యాలయంలో షీం టీమ్ అవగాహన సదస్సు


విద్యార్థులకు అవగాహన చేపడుతున్న షీం టీమ్ సభ్యులు

**రామాయంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
రామాయంపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో గురువారం నాడు షీటీమ్ మరియు ఏహెచ్‌టీయూ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ రంజిత్ ముఖ్య అతిథిగా వచ్చి విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు. పిల్లలు ఏవిధంగా చదువుకోవాలి, ఉన్న స్థానాలను ఏ రకంగా అవరోధించాలి అనే విషయాలతో పాటు సోషల్ మీడియా నేరాలు, వాటి బారిన పడకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మరియు ఆడవాళ్ల మరియు పిల్లలపై జరగుతున్న నేరాలు, వాటి శిక్షలు, బాలల సంరక్షణ, వారి హక్కులు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా సోషల్‌మీడియా నేరాల గురించి వివరిస్తూ అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత విషయాలు షేర్‌చేసుకోకూడదని, పాస్‌వర్డ్, అకౌంట్ గురించి ఎవరికీ చెప్పకూడదని, ఫోటోలు వీడియోలు పోస్ట్ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ సోషల్ మీడియా హరాస్‌మెంట్‌కి గురైతే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ-2 రాంచందర్ నాయక్, ఏహెచ్‌టీయూ ఎస్ఐ మల్లయ్య, షీటీం సభ్యులు కిరణ్ మరియు పోలీస్ సిబ్బంది, స్కూల్ కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పుట్టి సురేష్ పాల్గొన్నారు.

# నరేంద్రమోడీ నాయకత్వంలో అవినీతి రహిత పాలన

## బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో అవినీతి రహిత పాలన కొనసాగిస్తుందని, కానీ తెలంగాణలో మాత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టిననాటి నుండి మాయమాటలతో ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాసన ఆరోపించారు. గురువారం నాడు బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో శక్తి కేంద్రం ఇంచార్జి బక్కయ్యగారి యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజాగోస-బిజెపి భరోసా కార్నర్ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి సమావేశంలో మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో అవినీతి రహిత పాలన కొనసాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేయడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టిన నాటినుండే అబద్దాలు ఆడుతూనే ఉన్నారన్నారు. దళిత ముఖ్యమంత్రి అని మాట తప్పారని, ఇంటికో ఉద్యోగం అని ఇవ్వలేదని, దళితులకు మూడెకరాల భూమి అందరికి ఇవ్వలేదని, అర్హులందరకీ రెండు పడకల గదులు నిర్మించి ఇస్తామని ఇవ్వలేదని ఇలా ఇచ్చిన హామీలన్నీ కేసీఆర్ మర్చిపోయాడని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇలాంటి అబద్దాల కోరు కేసీఆర్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. డబుల్ ఇంజన్ సర్కార్లు ఉంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని, అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో బిజెపి ఉంటే తెలంగాణ అభివృద్ధి పూర్తి స్థాయిలో జరుగుతుందన్నారు. నరేంద్ర మోడీ కేంద్రంలో అధికారం చేపట్టిననాటినుండి స్వదేశీ ఉత్పత్తులు, కరోనా ఉచిత టీకా, 370 ఆర్టికల్, అయోధ్య రామమందిర నిర్మాణం, తెలంగాణ రైతులకు ఎరువులు, బుల్లెట్ ట్రైన్, జాతీయ రహదారులు, పంచాయతీలకు నేరుగా నిధులు, మూడేళ్లుగా 5 కిలోల ఉచిత రేషన్, మరియు స్వతంత్ర భారతదేశంలో మొదటిసారిగా జి-20 దేశాలకు నాయకత్వం వహించే అవకాశం మన దేశానికి గొప్ప శుభసంకల్పం అన్నారు. అంతే కాకుండా ఈరోజు దేశానికి టెర్రరిస్టుల భయం లేదు అంటే అది మోడీ గొప్పతనమే అన్నారు. ప్రపంచ దేశాలలో మన దేశం మొదటి స్థానానికి పరుగులు తీస్తుందంటే అది బలమైన మోడీ నాయకత్వమేనని పేర్కొన్నారు. కానీ గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేసీఆర్ తుంగలో తొక్కి, అబద్దాలు, మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాడి రూపాయల నిధులను ఇస్తున్నప్పటికీ ఏమీ ఇవ్వటం లేదని ప్రజల్లో విషం నింపే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రామాయంపేట రెవెన్యూ డివిజన్ హామీ నిలబెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మినీ ట్యాంక్‌బండ్, బస్‌డిపో లాంటివి ఏర్పాటుచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సూచించారు. అసంపూర్ణమైన రోడ్లతో ఇక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. మెదక్ నియోజవ వర్గానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మూడు సార్లు ఎన్నికైనప్పటికీ చేసిన అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్, జిల్లా కార్యదర్శి వెల్మల మహేశ్వరి సిద్దరాములు, మండల ప్రధాన కార్యదర్శులు దిలీప్‌కుమార్, నవీన్, బూత్ అధ్యక్షులు శేఖర్, శ్రీనివాస్, మహేష్, రంగయ్య, యాదగిరితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.


మంత్రి సమక్షంలో బిజెపిలో చేరిన రామచందర్ రాజనర్సింహా దృశ్యం

## అన్ని వర్గాల అభివృద్ధే ప్రధాని మోడీ లక్ష్యం

**-కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల**

**జహీరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పని చేస్తున్నారని కేంద్ర పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ శాఖా మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలో మాజీ ఉప ముఖ్యమంత్రి దమోదర్ రాజనర్సింహా సోదరుడు రామచందర్ రాజనర్సింహా భారతీయ జనతా పార్టీలో చేరుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రామచందర్ రాజనర్సింహాను పార్టీ ఖండువా కప్పి పార్టీకి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కేంద్రం సబకా సాత్, సబ్‌కా వికాస్ నినాదంతో అందరి ప్రయోజనం కోసం దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్న ఘనత ప్రధాన మంత్రి నరేంద్రమోడీకే దక్కుతుందన్నారు.

**బిజెపిలో చేరిన రామచందర్ రాజనర్సింహా**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా సోదరుడు రామచందర్ రాజనర్సింహా కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి బుధవారం రాత్రికి కేంద్ర మంత్రి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. రామచందర్ రాజనర్సింహాతో పాటు కుటుంబ సభ్యులను పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి కేంద్ర మంత్రి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, జిల్లా ఇంచార్జ జగదీశ్వర్‌రెడ్డి, పాలక ఇంచార్జి జానకి, నాయకులు జగన్, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, విజేందర్‌రెడ్డి, సుకుమార్, రామకృష్ణ, సుధీర్‌కుమార్, అశోక్ బెల్కెరి, నరేష్, సోమా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చెస్ పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మిరవి, తదితరులు

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**
సిఎం కెసిఆర్ జన్మదినం వేడుకలను పురస్కరించుకొని స్పోర్ట్ ఆథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు జిల్లా యువజన, క్రీడాల కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం జిల్లాస్థాయి మహిళలకు "చెస్ ఛాఫియన్ షిఫ్" పోటీలను సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 100 మంది చెస్ క్రీడాకారినీలు, మహిళలు పాల్గొన్నారు. మొదటి విజేతగా జి సహస్ర మేధా, రెండవ విజేతగా జె జాబిల్లి ఎపింకయ్యారు. ఈ నెల 17న ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి చెస్ ఛాంపియన్ షిఫ్ పోటీలలో వీరు పాల్గొననున్నారు. ఈ చెస్ పోటీల కార్యక్రమం ఆవిష్కరణలో జెడ్పీసీఈఓ ఎల్లయ్య, జిల్లా యువజన, క్రీడాల అధికారి జి రామచందర్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్‌రెడ్డి, చెస్ అసోసియేషన్ సెక్రెటరీ జి సత్యనారాయణ, ఎం రవికుమార్, పిఈటీలు కరమతుల్లా, సూపరింటెండెంట్ ఎండి జావీద్ అలీ, జిమ్నాస్టిక్ కోచ్ బి దేవిక, స్విమ్మింగ్ కోచ్ వి శ్రీనివాస్, ఆర్ కె ప్రభు జూనియర్ అసిస్టెంట్, కె పవన్ కల్యాణ్ రికార్డ్ అసిస్టెంట్, వ్యాయమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమానికి సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మిరవి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

**శరవేగంగా విస్తరిస్తున్న సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్**

సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ గత త్రైమాసికాలలో రూ.44.9కోట్ల నష్టంతో పోలిస్తే రూ.38.8 కోట్ల పాట్‌ని నివేదించింది. బ్యాంకుల చెల్లింపులు రూ.2547.7 కోట్లతో పోలిస్తే 3395.6 కోట్లతో 33.3శాతంవృద్ధి చెందాయి. వసూళ్ల ప్రయత్నాలపై బ్యాంక్ నిరంతరం దృష్టిపెట్టడం మంచి పురోగతిని కనబరిచింది.

**అతిపెద్ద కార్పోరేట్ ఔట్ రీచ్ ప్రోగ్రామ్‌ను పరిచయం చేసిన ఎథర్ ఎనర్జీ**

భారతదేశంలో సుప్రసిద్ధ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారు ఎథర్‌ఎనర్జీ తమ అతిపెద్ద కార్పోరేట్ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం ద్వారా దేశంలో ఈ మెబిలిటీని ప్రోత్సహిస్తుంది. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని 2500కుపై గా సంస్థల ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని ప్రారంభించారు.


విజేతలకు బహుమతులు అందచేస్తున్న టిపిసిసి సభ్యులు నరోత్తం దృశ్యం

## ముగిసిన ఫుట్‌బాల్ టోర్నమెంట్

**-విజేతలకు బహుమతులు అందించిన నరోత్తం**

**జహీరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** పట్టణంలోని బాగారెడ్డి పల్లిలో మెథడిస్ట్ చర్చి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్ బాల్ టోర్నమెంట్ ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు వై నరోత్తం ముఖ్య అతిథిగా హాజరై విజేత జట్టుకు బహుమతులు అందచేశారు. టోర్ని విన్నర్‌గా అల్లీపూర్ గ్రూప్ నిలచింది. ఈ సందర్బంగా నరోత్తం మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, స్నేహాలు మెరుగుపడేందుకు ఉపకరిస్తాయన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొని క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని చాటుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్ యూసుఫ్, నర్సింలు, సుమిత్రారాజ, పాస్టరన వంప్రాద్, జయరాజ్, శ్రీనివాస్, పెంటన్న, రాజు, కవి రాజ, సునీల్, నిర్వాహకులు టీంకుల్ క్రిస్టియన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రాంతీర్థం పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం


స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థుల దృశ్యం

**పాపన్నపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మండలంలోని రామతీర్థం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు తమతో చదువుకుంటున్న విద్యార్థులకు పాఠాలు భోధించారు. కలెక్టర్‌గా పూజ, డిఈఓగా అంకిత, ఎంఈఓగా విగ్నేశ్వర్, ప్రధానోపాధ్యాయులుగా స్రవంతి, ఉపాధ్యాయులుగా రాధా, మౌనిక, యశోద, శ్వేత, మధుప్రియ, శ్రావణి, భవాని, దుర్గేశ్, నానిలు వ్యవహరించారు. స్వయంపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమంంగా వ్యవహరించిన విద్యార్థులకు పాఠశాల ప్రదానోపాధ్యాయులు భాగ్యమ్మ, ఉపాధ్యాయులు లక్ష్మీ, నరేందర్, శోభలు ప్రశంసలు అందించి బహుమతులు ప్రధానం చేశారు.

## వేసవి కాలంలో తొలకరి మత్తళ్ళ పరవళ్లు


మత్తడి దూకుతున్న చెరువు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కృషితో నిర్మించుకున్న రంగనాయక సాగర్ ద్వారా నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్ పోలవేణి కుంట వేసవి కాలంలో తొలకరిలో పరవళ్లు తొక్కుతున్నాయ్..మత్తళ్లు దుంకుతుండడంతో రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోతాయన్నా అందోళనలో ఉన్న రైతులకు కాళేశ్వరం నీళ్లతో పొలాలు పారుతున్నాయని రైతులు అంటున్నారు. జక్కాపూర్ నుంచి తుంగచెరువు నీరు వెళ్తుంది. అక్కడి నుంచి మాటిండ్ల నక్కవాగుకు గోదావరి జలాలు పారుతున్నాయి. నక్కవాగు నుంచి జిల్లెల గ్రామానికి గోదావరి జలాలు పారుతున్నాయి.జక్కాపూర్, గోపులపురం, మాటిండ్ల, జిల్లెల గ్రామాల పంట పొలాలు ఎండిపోకుండా కాళేశ్వరం నీళ్లు వచ్చి పారుతున్నాయి.

## మైత్రిలో ముస్తాబవుతున్న మినీ కైలాసం

**50 అడుగుల భారీ శివలింగం**

**15 అడుగుల ధ్యానముద్ర శివుడు**

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలో మొట్టమొదటిసారిగా మహా శివరాత్రి మహా జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం మహాజాగరణ నిర్వహించబోతున్న పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమం వివరాలను వెల్లడించారు. మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రజలందరూ సామూహికంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను వీక్షిస్తూ ఆ పరమ శివుడిని ధ్యానిస్తూ జాగరణ నిర్వహించాలన్న తలంపుతో మహా జాగరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాక్షాత్తు పరమ శివుడి నివాసమైన కైలాసగిరిని మరిపించేలా పర్వతాలు,50 అడుగుల శివలింగం, 15 అడుగుల ధ్యానముద్ర శివుడి విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రముఖ సినీ ఆర్ట్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుండి వేద బ్రాహ్మణులచే మహాన్యాస అభిషేకం, పల్లకి ఊరేగింపు, పార్వతీ పరమేశ్వరులు కళ్యాణం, అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖ సినీ గాయకులు వందేమాతరం శ్రీనివాస్, ఎస్పీ చరణ్, సునీత, సుమంగళి, గద్దర్ నరసింహ, మౌనిక యాదవుల తో పాటు ప్రముఖ తెలుగు వ్యాఖ్యాత సుమ కనకాల, తెలంగాణ యాస, భాషకు ప్రతిరూపమైన బిత్తిరి, సుత్తి, తదితర కళాకారులచే సంగీత విభావరి, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా సీటింగ్ సదుపాయం, మం చినీరు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. కార్యక్రమాన్ని హాజరయ్యే భక్తుల వాహనాల కోసం సాకి చెరువు కట్ట, ప్రభుత్వ ఆసుపత్రి, బ్లాక్ ఆఫీస్, రహదారి బంగ్లా తదితర ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.


మైత్రిలో ముస్తాబవుతున్న మినీ కైలాసంలోని ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్రీ స్కూల్ పిల్లలకు ఏబిసిడిలు రాయిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజి

## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి

**నర్సాపూర్, ఫిబ్రవరి 16.ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలోగల అంగన్‌వాడి కేంద్రాన్ని గురువారం జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఈ అంగన్‌వాడి కేంద్రంలో జరుగుతున్న ప్రహారీ గోడ నిర్మాణ పనులను ఇతర మరమ్మత్తు పనులను ఆమె పరిశీలించారు.ఈ నిర్మాణ పనులు నాణ్యతగా ఉండేవిదంగా పనులు చేయాలని ఆమె సూచించారు.అంతేగాక రెడ్డిపల్లి అంగన్‌వాడి కేంద్రం మోడల్ అంగన్‌వాడి కేంద్రంగా ఎంపిక అయ్యిందని తెలిపారు. అదే విదంగా ఫ్రీ స్కూల్ పిల్లలకు ఆమె స్వయంగా ఏబిసిడి లు రాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ తో పాటు నర్సాపూర్ సిడిపిఓ హేమాబార్గవి,అకౌంటెంట్ మల్లేషం అంగన్‌వాడి కేంద్రం టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## విష్ణు ఫార్మసీ కళాశాలకు న్యాక్, ఏ ప్లస్ గ్రేడ్


కళాశాలలో కేక్ కట్‌చేసి హర్షం వ్యక్తం చేస్తున్న దృశ్యం

**నర్సాపూర్, ఫిబ్రవరి 16.ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని విష్ణు ఫార్మసీ కళాశాలకు నేషనల్ అసిస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ జాతీయ సంస్థ తరపున ఏ ప్లస్ గ్రేడ్ ఇవ్వడం జరిగింది.తెలంగాణాలోని విధ్యా సంస్థల్లో రెండవ సైకిల్ లోనే ఏ ప్లస్ గ్రేడ్ సాధించిన మొట్టమొదటి కళాశాల గా నర్సాపూర్‌లోని వైపర్ కళాశాలకు అవకాశం దక్కింది.ఈ సందర్బంగా విష్ణు విధ్యాసంస్థల చైర్మన్ కె.వి. విష్ణు రాజు మాట్లాడుతూ ఈ పార్మసీ కళాశాలలో ఆధునిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. వీటిని విధ్యార్థులందరు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు.అంతేగాక ఏదైనా కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చిన వారికి యాజమాన్యం ఎల్లప్పుడు సహకరిస్తుందని తెలిపారు ఈసందర్బంగా వైఫర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశన ను,అధ్యాపకులను విష్ణు విధ్యాసంస్తల చైర్మన్ కె.వి.విష్ణు రాజు అబినందించారు.

## కనులు మిరిమిట్లు గొలిపిన ఆటో షో

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రమాణ-2023 గురువారం కనులు మిరిమిట్లు గొలిపిన"ఆటో షో" శ్రీకారం చుట్టుకుంది. దీనికితోడు వాయిద్య హోరు-కుర్రకారు హుషారు ప్రాంగణాన్ని సందడిగా మార్చింది. ప్రముఖ కొరియోగ్రాఫర్ ఆర్యన్ శర్మ (కిండ్స్ యునైటెడ్ ఇండియా) డాన్స్ వర్క్‌షాపు విద్యార్థులతో ఉత్సాహాన్ని నింపింది. ఇక ఆర్ట్ ఎటాక్, ఐడియాథాన్, హ్యాకథాన్‌లు విద్యార్థుల మేథకు పదును పెట్టాయి. వక్తృత్వ నైపుణ్యాన్ని వెలికితేసీలా యూత్ పార్లమెంట్, నూతన ఆలోచనలను ప్రేరేపించేలా ఒకరోజు వ్యవస్థాపకుడు కార్యక్రమాలు సాగాయి. మండల ఆర్ట్ శిక్షణ విద్యార్థుల సృజనాత్మకతను మరింత పెంచింది. షార్ట్ ఫిల్మ్ ప్రదర్శన విద్యార్థుల్లోని దర్శకత్వ నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలను వెల్లడించింది. ఆడీ, బీఎండబ్ల్యూ, ఇసూజ, కియా వంటి అత్యాధునిక, ఖరీదైన కార్లు, బీఎండబ్ల్యూ, సుజుకీ, ఇంట్రీడర్, హార్లీ డేవిడ్సన్, సీబిజెడ్, కవాసాకి వంటి బైకులు, రెండు సైకిళ్ళు ప్రాంగణంలో సందడి చేశాయి. హోరెత్తించాయి. బృంద నృత్యాలు, పాటలు, కీబోర్డు, వివిధ రకాల వాద్యపరికరాలతో సాంస్కృతి కార్యక్రమాలు హోరెత్తాయి.